ప్రజాశక్తి
బుధవారం 8 నవంబర్ 2023 8 పేజీలు




ప్రకాశం బాపట్ల

ప్రభుత్వానికి కరువు పట్టదా..?

- కరువుపై స్పందించని ప్రజాప్రతినిధులు
- ప్రజాసమస్యలు పట్టించుకోని పాలకులు
- 15న విజయవాడలో సభను జయప్రదం చేయాలి
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కరువు పరిస్థితులపై మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు మాట్లాడకపోవడం దురదృష్టకరమని, రాష్ట్ర ప్రభుత్వానికి కరువు పట్టడం లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ విమర్శించారు. ప్రజారక్షణ భేరీ బస్సు యాత్ర మంగళవారం ఒంగోలు చేరుకుంది. స్థానిక సమతానగర్ వద్ద ప్రజా రక్షణ భేరి రాష్ట్ర బస్సు యాత్రకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. సిపిఎం జిల్లా నాయకులు బైక్‌లతో ర్యాలీగా బయలుదేరారు. ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ వద్ద జరిగిన బహిరంగ సభకు వద్దకు చేరుకున్న ప్రజా రక్షణభేరి రాష్ట్ర బస్సు యాత్ర సభ్యులపై సిపిఎం నేతలు పూల వర్షం జరిపించారు. బహిరంగ సభలో ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కరించడంలో శ్రద్ధ లేదని, సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇసుక దొరకటం లేదన్నారు. రాష్ట్రంలో వలసలు పెరిగిపోయాయని ప్రజలకు ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాసమస్యల పరిష్కారమయ్యే వరకు సిపిఎం ఉద్యమాలు కొనసాగిస్తుందన్నారు. ప్రకాశం జిల్లాలో ముఖ్యమైన వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు పెండింగ్‌లోని అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి సభలో జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. రమాదేవి మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం సిపిఎం ఎన్నో చారిత్రాత్మక పోరాటాలు చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ▶ 3లో


అద్దంకిలో గఫూర్‌కు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నేతలు

నేడు బస్సు యాత్ర సాగేదిలా..

అద్దంకిలో మంగళవారం ప్రజారక్షణ భేరి సభ ముగిసిన అనంతరం సిపిఎం నేతల బస్సు యాత్ర పల్నాడు జిల్లా నర్సరావుపేట, సత్తెనపల్లికి వెళ్లింది. అక్కడ జరిగిన సభలో నేతలు పాల్గొన్నారు. మంగళవారం రాత్రికి సత్తెనపల్లిలో నేతలు బస చేశారు. బుధవారం ఉదయం చిలకలూరిపేటలో జరిగే కార్యక్రమంలో పాల్గొని మళ్లీ బాపట్ల జిల్లాలోకి ప్రవేశిస్తారు. ఉదయం 10 గంటలకు పర్చూరు, మధ్యాహ్నం ఒంటి గంటకు చీరాల, సాయంత్రం 4 గంటలకు బాపట్ల, 6.30 గంటలకు భట్టిప్రోలులో జరిగే ప్రజారక్షణభేరి సభల్లో పాల్గొని రాత్రికి అక్కడే బస చేస్తారు.


ఒంగోలులో సిపిఎం నాయకుల, కార్యకర్తల బైక్ ర్యాలీ



బస్సుయాత్రలో భాగంగా జరుగుమల్లి మండలం, చిర్రికూరపాడులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య


బంద్‌ను జయప్రదం చేయాలని ర్యాలీ చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

5లో


బ్రిడ్జిని పరిశీలిస్తున్న దేవినేని ఉమామహేశ్వరరావు

22 లోపు బ్రిడ్జిని పూర్తి చేయాలి

5లో

ప్రతి పంటకూ మద్దతు ధర

- ఏ సీజన్‌లో పరిహారం అప్పుడే అందిస్తున్నాం..
- అవినీతి లేకుండా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ
- ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున


రైతు భరోసా చెక్కు అందజేస్తున్న మంత్రులు నాగార్జున, సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పంటకూ మద్దతు ధరను ప్రకటించడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు ఏ సీజన్లోని పరిహారాన్ని ఆ సీజన్లోనే అందించేలా చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. 'వైయస్సార్ రైతు భరోసా–పిఎం కిసాన్' పథకంలో భాగంగా వరుసగా ఐదో ఏడాది రెండో విడత నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్న సందర్భంగా మంగళవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. దీనికి అనుబంధంగా యర్రగొండపాలెంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి మంత్రి నాగార్జున పాల్గొన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న రైతులకు రూ.122.03 కోట్ల విలువైన బ్యాంకు చెక్కును వారు ఈ కార్యక్రమంలో ▶ 3లో

వైపాలెంలో భారీ వర్షం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో మంగళవారం సాయంత్రం రెండు గంటలు పాటు భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో డ్రైనేజీలు పొంగి పొర్లాయి. రోడ్లు వెంట వర్షపు నీరు పారింది. రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ వర్షం రైతులకు ఎంతో ఉపయోగ పడుతుందని మురారిపల్లి రైతు బొడ్డు పెద్ద ఆంజనేయరెడ్డి తెలిపారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు ఈ వర్షం జీవం పోసినట్లేనని మొగ్గుళ్లపల్లి రైతు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ వర్షంతో మరో వారం రోజులు పాటు పొలాల్లో పదును ఉంటుందని బోయలపల్లి రైతు వెంకట కోటయ్య తెలిపారు. ఖరీఫ్‌లో వర్షాలు లేక బెట్టకు వచ్చిన పైర్లకు ఈ వర్షం జీవం పోసిందన్నారు. పంటలకు బలం మందులు వెదజల్లితే లాభసాటిగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. తోడు రబీ సీజన్‌లో పంటలు సాగు చేసేందుకు పొలం దున్ని సిద్ధంగా ఉన్న రైతులు పంటలు సాగు చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. ఇలాంటి వర్షాలు వారం రోజుల్లో మరోసారి కురిసినట్లయితే సాగులో ఉన్న పంటలకు పూర్తి స్థాయిలో జీవం పోసినట్లు అవుతుందని రైతులు చెబుతున్నారు. వర్షంతో వాతావరణం చల్లబడింది. వర్షం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 75/2022

దుగ్గినబోయిన బాలరాజయ్య ..వాది

యెదరి

మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 09-11-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 09-11-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 09-11-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 89/2022

చేగిరెడ్డి నాగేశ్వరరెడ్డి ...వాది

యెదరి

మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 09-11-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 09-11-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 09-11-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 641/2022

మహానంది మద్దిలేటి ..వాది

వర్సస్

షేక్ మహబూబ్‌వలి ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

షేక్ మహబూబ్ వలి తండ్రి మొహిద్దీన్ సాహెబ్,
చిన్న మసీదు లైన్, రాచర్ల బస్టాండ్ ఎదురు,
గిద్దలూరు గ్రామము, గిద్దలూరు మండలము,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రొంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 16-11-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ: 07-11-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

పాస్ పోర్ట్ పోయినది

నాక్లయింటు అయిన తేళ్ళ ప్రదీప్ చంద్ తండ్రి కిషోర్‌బాబు R/o విజయనగర కాలనీ పేరల చీరాల మండలం బాపట్లజిల్లా ఇచ్చిన సమాచారం మేరకు నాక్లయింటుకు పాస్‌పోర్ట్ నంబర్ : V0994751 కలదు. సదరు పాస్‌పోర్టును ది : 05-11-2023వ తేదీన కొత్తపేట నుండి కాలేజీ సెంటర్‌కు వెళుతుండగా మార్గామధ్యలో పోయినవి సదరు పాస్‌పోర్ట్ ఎంత వెతికిననో కనబడలేదు కావున సదరు పాస్ పోర్టు ఎవరికైనా కనిపించిన యెడల నా క్లయింట్ అడ్రస్ కు చేర్చగలరు.లేదా 7780283898 సమాచారం అందించగలరు.

ఇట్లు

యార్ల శ్రీనివాసరావు MBA,B.Ed
అడ్వకేట్,
శ్రీ రేణుక కాంప్లెక్స్, బోస్ నగర్,
చీరాల – 523155.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 661/2022

IN

O.S.No : 352/2022

కొంగలవీటి చిన్నరెడ్డి ..పిటిషనర్/వాది

వర్సస్

కొంగలవీటి వెంకటలక్ష్మమ్మ వగైరాలు
.. రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,

రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

R3) కొంగలవీటి శ్రీధర్ రెడ్డి
తండ్రి వెంకట శేషారెడ్డి, హిందూ,
వ్యవసాయం,వయస్సు 40 సంవత్సరాలు.

R4) కొంగలవీటి భరత్ కుమార్ రెడ్డి
తండ్రి వెంకట శేషారెడ్డి,
హిందూ, వ్యవసాయం,వయస్సు 38 సంవత్సరాలు.

R7) కొంగలవీటి కిరణ్ కుమార్ రెడ్డి
తండ్రి లేట్ వెంకట రెడ్డి, హిందూ, ఉద్యోగి, వయస్సు 32 సంవత్సరాలు.

R8) కొంగలవీటి గోవర్ధన్ రెడ్డి
తండ్రి లేట్ వెంకట రెడ్డి, హిందూ, ఉద్యోగి, వయస్సు 30 సంవత్సరాలు.

పై రెస్పాండెంట్స్ / ప్రతివాదులందరి చిరునామా

చిన్న ఓబినేనిపల్లి గ్రామము,
బేస్తవారిపేట మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 14-11-2023న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ: 07-11-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
పిటిషనర్/వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 26/2022

పూనూరు శ్రీనివాసరెడ్డి ..వాది

యెదరి

మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 09-11-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 09-11-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 09-11-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 352/2022

కొంగలవీటి చిన్నరెడ్డి ..వాది

వర్సస్

కొంగలవీటి వెంకటలక్ష్మమ్మ వగైరాలు ..ప్రతివాదులు

To,

ప్రతివాదులు

D3) కొంగలవీటి శ్రీధర్ రెడ్డి తండ్రి వెంకట శేషారెడ్డి, హిందూ, వ్యవసాయం,వయస్సు 40 సంవత్సరాలు.

D4) కొంగలవీటి భరత్ కుమార్‌రెడ్డి
తండ్రి వెంకట శేషారెడ్డి, హిందూ,
వ్యవసాయం,వయస్సు 38 సంవత్సరాలు.

D7) కొంగలవీటి కిరణ్ కుమార్ రెడ్డి
తండ్రి లేట్ వెంకట రెడ్డి, హిందూ, ఉద్యోగి, వయస్సు 32 సంవత్సరాలు.

D8) కొంగలవీటి గోవర్ధన్ రెడ్డి
తండ్రి లేట్ వెంకట రెడ్డి, హిందూ, ఉద్యోగి, వయస్సు 30 సంవత్సరాలు.

పై ప్రతివాదులందరి చిరునామా

చిన్న ఓబినేనిపల్లి గ్రామము,
బేస్తవారిపేట మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 14-11-2023న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ: 07-11-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

మార్కాపురం మండలం చింతకుంట గ్రామ రెవెన్యూ ఇలాఖాలోని ఎల్.బి.ఎస్.నగర్‌లోని మా పొలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. డాక్యుమెంట నెం: 3266/2016. మార్కాపురం వస్తుండగా మార్గ మధ్యలో పది రోజుల క్రితం పోయినవి. ఎవరికైనా దొరికినయెడల తమకు అందజేయగలరు.

ఇట్లు

తూబాటి శేఖర్
తండ్రి: కోటేశ్వరరావు
సెల్:9985190149.

స్థలం ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా మార్టూరు మండలం మార్టూరు లో నివాసం ఉండే దొడ్డా హరిబాబు తండ్రి ఆంజనేయులుకి చెందిన ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం ముక్తినూతలపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని డాక్యుమెంట్ నెంబర్ 1822/1988,సర్వే నంబర్ 249లో ఉన్న 25గదులు (200 చదరపు గజాలు) గల ఖాళీ స్థలం ఒరిజినల్ దస్తావేజు జిరాక్స్ తీయు నిమిత్తం ఇంటి నుండిసెంటర్ కి బైక్ పై వెళు తుండగా పోయినవి. దొరికినవారు క్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు

దొడ్డా నాస్తిక్‌కుమార్
తండ్రి హరిబాబు
విద్యానగర్, మార్టూరు
బాపట్ల జిల్లా
సెల్: 9866858287

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 308/2022

చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి ..వాది

యెదరి

కత్తి ప్రసాదు ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

కత్తి ప్రసాదు తండ్రి జాకోబు,
ఏబీఎం పాలెం, గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 09-11-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 09-11-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 09-11-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఐ.ఎ. 623/2021

ఓ.ఎస్. 3/2019

జమ్మనబోయిన వెంకటరామయ్య.... పిటీషనరు/వాది

వర్సెస్

సూరవరం గంగమ్మ వగైరా
.. రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

టు,

ఆర్9. బద్దిగం అంజమ్మ, భర్త: లేట్ సుబ్బారెడ్డి
ఆర్10. బద్దిగం అంజిరెడ్డి, తండ్రి: లేట్ సుబ్బారెడ్డి
ఇద్దరిదీ నడిగడ్డ గ్రామం, త్రిపురాంతకం మండలం.

ఈ నెంబరు పిటీషనర్ పై నెంబరు దావాలోని 7వ ప్రతివాది అయిన బద్దిగం సుబ్బారెడ్డి చనిపోయినందున ఆయనకు వారసులుగా మిమ్ములను ఈ దావాలో పార్టీలుగా చేర్చమని కోరుతూ ఈ పిటీషన్‌ను దాఖలు చేసినందున ఇందులకు మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 10-11- 2023వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

కేతు నరేంద్రనాథ్
పిటీషనరు తరపు అడ్వకేట్,
మార్కాపురం.

కోర్టు నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.48/2021

O.S.13/18

జాలాది వెంకట రామవాసుదేవన్..డి.హెచ్.ఆర్/వాది

వర్సెస్

దామచర్ల కోటేశ్వరమ్మ (డైడ్) మరియు ఇంకొందరు
... జె.డి.ఆర్స్/ప్రతివాదులు

To

R3) చెన్నారెడ్డి శ్రీలత భర్త రాజా కేర్ ఆఫ్ చెన్నారెడ్డి హనుమంతరావు, ముప్పరాజువారిపాలెం గ్రామం కొండపి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరులో గల ఇ.పిలో మీకు నోటీసు నిమిత్తం ఎన్నిసార్లు నోటీసు పంపినా నోటీసు చేరనందున శ్రీ కోర్టువారు ప్రజాశక్తి పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది: 20-11-2023 ఉదయం 10:30 గం.లకు మీరు గానీ లేదా మీ తరపున లాయరు గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన ఇ.పిలో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన ఇ. పి ను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు,

తేది: 07-11-2023 ఇట్లు

పంగులూరి గోవిందయ్య,
వాది తరపున న్యాయవాది,
ఒంగోలు, ప్రకాశం జిల్లా

ప్రజాశక్తి
3
బుధవారం 8 నవంబర్ 2023



లభ్యమైన గంజాయి మొక్కలు

మిరప తోటలో గంజాయి మొక్కలు

దాడుల్లో మూడు మొక్కలు లభ్యం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ ఆదేశాల మేరకు మార్కాపురం ఏఈఎస్ జి దేవదత్తు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం సెబ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్ వెంకట రమణ సిబ్బందితో కలిసి మంగళవారం యర్రగొండపాలెం మండలంలోని గురిజేపల్లి గ్రామ పొలాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కందుల శ్రీకాంత్‌రెడ్డి అనే రైతు తన మిరప తోటలో మూడు గంజాయి మొక్కలను పెంచడం గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్ వెంకట రమణ తెలిపారు. ఈ దాడుల్లో యర్రగొండపాలెం సెబ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్‌డి రెహమాన్‌తో పాటు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ వీరారెడ్డి మృతి

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని సానికరం గ్రామ మాజీ సర్పంచి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు, సిపిఎం సానుభూతిపరుడు గాలి చిన్న వీరారెడ్డి (75) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. వీరు ఏపీ రైతు సంఘం ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనేవారు. సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులతోను ఆయనకు సంబంధాలు ఉన్నాయి. గాలి చిన్న వీరారెడ్డి మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. స్థానికరంలో బుధవారం నాడు చిన్న వీరారెడ్డి భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



గాలి చిన్నవీరారెడ్డి

తాళాలు పగలగొట్టి షాపుల్లో చోరీ

- రూ. 1.50 లక్ష టివిలు, సెల్ ఫోన్‌ల అపహరణ - మిగతా షాపుల్లో తాళాలు పగలగొట్టి చోరీకి యత్నం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

షట్టర్ తాళాలు పగలగొట్టి రెండు షాపుల్లో రూ.1.50లక్షల విలువ గల ఎల్ఈడి టివిలు, సర్వీస్‌కి ఇచ్చిన సెల్ ఫోన్‌లు గుర్తుతెలియని దుండగులు అపహరించిన ఘటన మండల కేంద్రం మార్టూరులో మంగళవారం వెలుగు చూసింది. ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా మధు టీ స్టాల్ ప్రక్క సందులో మౌలాలికి చెందిన సెల్ ఫోన్ సర్వీసింగ్ షాపులో కస్టమర్లు రిపేర్ చేయమని ఇచ్చిన రూ.50 వేలు విలువ గల 12 సెల్ ఫోన్లు, కొణిదెన రోడ్డులో ఉన్న ఏఆర్ ఎలక్ట్రానిక్స్ షాప్‌లో అమ్మకానికి ఉంచిన రూ.లక్ష విలువ గల ఎల్ ఈడి టివిలు ఫ్యాన్లు, గీజర్లని దుండగులు షాప్ షట్టర్ తాళాలు పగలగొట్టి చోరీ కి పాల్పడ్డారు. మంగళవారం షాపులు తెరవడానికి వచ్చిన షాప్ యజమానులు తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగతనం జరిగిన షాపులను ఎస్ఐ పరిశీలించారు. బాపట్ల నుంచి క్లూస్ టీమ్‌ని పిలిపించి ఆధారాలు సేకరించారు. అదే లైన్‌లో ఉన్న మిగతా సెల్ షాపుల్లో తాళాలు పగలగొట్టి షట్టర్ తెరవడానికి ప్రయత్నించి వీలు కాకపోవడంతో దొంగలు అక్కడి నుండి ఉడాయించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఒకే రోజు పలు షాపుల్లో దొంగతనానికి దుండగులు ప్రయత్నించి రెండు షాపుల్లో చోరీకి తెగబడటంతో షాపు యజమానుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. రాత్రి వేళలో పోలీస్ గస్తీ పెంచాలని కోరుతున్నారు.



దుండగులు చోరీకి పాల్పడిన దుకాణాలు

ప్రతి పంటకూ మద్దతు ధర

(మొదటిపేజీ తరువాయి)

అందించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ అన్నదాతలకు అడుగడుగునా అండగా నిలుస్తూ.. వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవసాయానికి సరికొత్త నిర్వచనం సష్టించారని అన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా విత్తన సరఫరా నుంచి పంట విక్రయం వరకు క్షేత్రస్థాయిలోనే అన్ని సేవలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవడమే దీనికి నిదర్శనమని అన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలలోనే డబ్బులు జమ చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ రైతు పచ్చగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, అందుకే వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. సాగు చేస్తూ పంటల వివరాలను ఈ క్రాప్ చేయించుకున్న రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటున్నట్లు తెలిపారు. రైతులకు ఏ విధమైన సహాయం కావాలన్నా గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం తీరుస్తున్నట్లు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసి నీళ్లు పంపిణీ చేసేలా చూస్తామన్నారు. పునరావాస కాలనీలలో కూడా త్వరలోనే మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తామని ప్రకటించారు. వరికపూడిసెల, తీగలేరు కాలువ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని, తద్వారా పుల్లలచెరువు మండలంలో తాగు, సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా, పిఎం కిసాన్ పథకంలో భాగంగా 2023-24 సంవత్సరంలో రెండో విడతలో సొంత భూములు కలిగి ఉన్న రైతులకు రూ.122.03 కోట్లను ప్రస్తుతం విడుదల చేస్తున్నట్లు చెప్పారు. జడ్పీ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రైతులకు మేలు చేయటంలో తండ్రికి తగిన వారసుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. అనంతరం బిందు, తుంపర సేద్యం చేస్తున్న రైతులకు మంజూరైన పరికరాలను మంత్రులు, కలెక్టర్ అందించారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన అధికారి గోపీచంద్, ఏపీ ఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ పివి రమణ, ఆత్మ పిడి అన్నపూర్ణ, ప్రకృతి సేద్యం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, మండల స్పెషల్ ఆఫీసర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్ అలీ, డిఎల్‌డిఓ సాయికుమార్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసిలు విజయభాస్కర్, వాగ్యా నాయక్, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి కరువు పట్టదా..?

(మొదటిపేజీ తరువాయి)

ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు అల్లాడిపోతున్నారని, మోయలేని భారాలు వేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ నాయకులు సరైన రీతిలో స్పందించటం లేదన్నారు. పేదల అసైన్డ్ భూములను ఆక్రమిస్తున్నారని, ఏళ్ల కాలం నుంచి నివాసం ఉంటున్న పేదల గుడిసెలను తొలగించటం సమంజసం కాదన్నారు. బహి రంగ సభకు అధ్యక్షత వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ జిల్లాలో కరువు కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కరువు గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కష్ణయ్య, జి.ఉమామహేశ్వరరావు, ఎం భాస్కరయ్య, డి.రమాదేవి, పూనాటి ఆంజనేయులు, వై.సిద్ధయ్య, జాలా అంజయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, ఎం రమేష్, ఎస్‌కె మాబు, కంకణాల రమాదేవి, చీకటి శ్రీనివాసరావు, పి.కల్పన, ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్, తంబి శ్రీనివాసులు, శ్రీరామ శ్రీనివాసరావు, టి.మహేష్, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతారాహిత్యంగా సిఎం జగన్

అద్దంకి (బాపట్ల జిల్లా): రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ బాధ్యతారాహిత్యంగా ఉన్నారని ఆయనకు రాష్ట్ర అభివృద్ధి పట్టలేదని, వ్యవసాయం గురించి పట్టించుకోదని, పరిశ్రమల గురించి పట్టదని, ఉద్యోగాల కల్పన ఊసే ఉండదని, ఒక్క బటన్ నొక్కుడుతోనే అన్ని సమస్యలూ పరిష్కారం అవుతాయన్న భ్రమలో ఉన్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎమ్.ఎ.గఫూర్ అన్నారు. ప్రజా రక్షణ భేరిలో భాగంగా మంగళవారం అద్దంకి పట్టణంలోని భవానీ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడి రైతులు అల్లాడుతుందే ముఖ్యమంత్రి బాధ్యత లేకుండా ఉన్నారన్నారు. రాష్ట్ర మంత్రులు అయినా కరువు వచ్చిన జిల్లాలకు వెళ్లి అక్కడి వారితో మాట్లాడాల్సి ఉందన్నారు. ఎమ్మెల్యేలు కబ్జాలు, ఇసుక దోపిడీ లాంటి కార్యక్రమాల్లో మునిగిపోయారన్నారు. గుండ్లకమ్మ గేటు కొట్టుకు పోతే దాన్ని పెట్టడం ఈ ప్రభుత్వానికి చేతకాలేదన్నారు. మేదరమెట్ల ఎత్తిపోతల పథకాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. చిన్న చిన్న పనులను కూడా ఈ ప్రభుత్వం చేయటం లేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ముద్దులు పెట్టిన ముఖ్యమంత్రి ప్రజలు సమస్యలతో వస్తే వారిని కలిసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రజల్లోకి ముఖ్యమంత్రి ఎందుకు రాదని సిపిఎం ప్రశ్నిస్తోందన్నారు. బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ భవనాసి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేసి తాగునీరు, సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి పరిష్కారంగా గోకనకొండ వద్ద గుండ్లకమ్మ నదిపై నిర్మించిన ఆనకట్ట పనులు పూర్తి చేయడంతో పాటు చక్రాయపాలెం సమీపంలో తీసిన కాలువలను మరింత ముందుకు వెళ్లేందుకు రైతుల నుండి భూసేకరణ దాదాపు 220 ఎకరాలు చేపట్టాల్సి ఉందన్నారు.

సిపిఎం నేతలకు వినతులు

అద్దంకి పట్టణంలో సిపిఎం ప్రజారక్షణ భేరి సభలో పలువురు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సిపిఎం నేతలకు వినతిపత్రాలు సమర్పించారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని యుటిఎఫ్ నాయకులు బాబురావు, గంగాధర్, హనుమంతరావు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్‌కు వినతిపత్రం అందించారు. అద్దంకి పట్టణంలో అంగన్‌వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలని, వైసిపి నేతల భూ ఆక్రమణలు, ఇసుక దోపిడీ వెంటనే అరికట్టేలా కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవికి వినతిపత్రాలు సమర్పించారు. సిపిఎం నేత తంగిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర నాయకులు భాస్కరయ్య, దయ రమాదేవి, సిపిఎం నేతలు ఆర్ వినోద్, ఆంజనేయులు ప్రసంగించారు.



మృతి చెందిన విద్యార్థి వంశీ

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి మల్లెం వంశీ(21) మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన మల్లెం శంకర్రావు కుమారుడు వంశీ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో ఏడాది చదువుతున్నాడు. పట్టణంలో ట్రెండ్ మాల్ పక్క వీధిలో ఓ గది అద్దెకి తీసుకొని అక్కడ ఉంటూ చదువుకుంటున్నాడు. గత నాలుగైదు రోజులుగా ఎవరితోనో విపరీతంగా ఫోన్లు మాట్లాడుతూ కొంత మానసిక వేదనకు లోనైనట్లు తోటి విద్యార్థులు చెప్తున్నారని తెలిపారు. వంశీ మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాల శవాగారానికి తరలించారు. మృతుడి తండ్రి శంకర్రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ శ్రీనివాసులు తెలిపారు.

ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-అద్దంకి

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇరువురికి గాయాలైన ఘటన సింగరకొండ రోడ్డులోని కూకట్ల కన్వెన్షన్ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం జరగ స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించక ప్రైవేటు వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పట్నానికి చెందిన శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలు కాగా బంధువులు మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు. ప్రమాద వివరాలను సేకరించారు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు.



బాణసంచా గోడౌన్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

బాణసంచా గోడౌన్లలో తనిఖీ

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు మండల పరిధిలోని బాణసంచా గోడౌన్లను రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులు మంగళవారం సంయుక్తంగా తనిఖీ చేశారు. అక్కడ తీసుకున్న భద్రతా చర్యలపై యజమానులను ఆరా తీసి, వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తాలూకా సిఐ భక్తవత్సలరెడ్డి, ఒంగోలు తహశీల్దార్ మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాల్లో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోనేలా చర్యలు తీసుకోవాలని దుకాణాల యజమానులకు సూచించారు. అగ్ని ప్రమాద నివారణ సామాగ్రి, ఫైర్ అలారం సిస్టం, ముందస్తుగా నీరు, ఇసుక వంటివి తప్పక అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో డివిజనల్ ఫైర్ ఆఫీసర్, తాలూకా పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తొమ్మిది ఇసుక ట్రాక్టర్లు సీజ్

మద్దిపాడు: మండల పరిధిలోని కొలచనకోటలో తొమ్మిది ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎమ్మార్వో రజనీకుమారి ఫిర్యాదు మేరకు కొలచనకోటలో అక్రమంగా ఇసుకతో తొవ్వేందుకు సిద్ధంగా ఉన్న తొమ్మిది ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రజాసమస్యలపై సిపిఎం ప్రజారక్షణభేరీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణభేరి బస్సు యాత్ర నేడు భట్టిప్రోలు రానున్న దృష్ట్యా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేశారు. మండలం లోని అన్ని గ్రామాల్లో సిపిఎం నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా మైకు ప్రచారాన్ని చేశారు. బుధవారం సాయంత్రం 6గంటలకు స్థానిక రథం సెంటర్‌కు ప్రజారక్షణభేరి బస్సు యాత్ర చేరుకుంటుందని సిపిఎం కార్యదర్శి జి సుదాకర్ తెలిపారు. తదనంతరం బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ కోరారు.



జీబుజాతాలో సిపిఎం జిల్లా కామిటి సభ్యులు కృష్ణమోహన్

కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం సత్యనారాయణ, జి నాగరాజు, బట్టు నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, దీపాల సత్యనారాయణ, పి మనోజ్ పాల్గొన్నారు.

పర్చూరు : నేడు స్థానిక బొమ్మలసెంటర్లో జరగనున్న సిపిఎం బస్సు యాత్ర సభను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు బండి శంకరయ్య కోరారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజలను చైతన్య పర్చడానికి సిపిఎం బస్సు యాత్ర చేపట్టినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యాత్ర నవంబర్ 8న ఉదయం 10 గంటలకు పర్చూరు చేరుకుంటుందని తెలిపారు. సిపిఎం సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ప్రజల సమస్యలపై సిపిఎం బృంధానికి వినతి పత్రాలు ఇవ్వాలని కోరారు. స్థానిక బొమ్మల సెంటర్లో జరిగే బహిరంగ సభకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, ఎస్ పుణ్యవతి, డి రమాదేవి హాజరవుతారని తెలిపారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థిని ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థిని ధారావత్ రిషిత (21) మంగళవారం హఠాత్తుగా మృతి చెందింది. బాపట్ల పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ రామకృష్ణాపురం ఏవిఎన్ వీధికి చెందిన ధారావత్ వెంకటేశ్వర్లు కుమార్తె రిషిత బాపట్ల వ్యవసాయ కళాశాలలో మూడో యేడాది వ్యవసాయ విద్య నభ్యసిస్తోంది. ఇక్కడి కళాశాల వసతి గృహంలోనే ఉంటూ రిషిత చదువుకుంటుంది. అయితే మంగళవారం ఉదయం వసతి గృహంలో తోటి విద్యార్థినీలతో అల్పాహారానికి వెళ్లేందుకు సిద్ధమైన రిషిత అప్పటికప్పుడే స్వల్ప అస్వస్థతకు గురై వాంతులు చేసుకున్నట్లు తోటి విద్యార్థులు చెబుతున్నట్లు



విద్యార్థిని మృతితో రోధిస్తున్న తల్లిదండ్రులు, బంధువులు

తెలిపారు. వెంటనే అంబులెన్స్ లో సమీపంలోని ప్రీతి నర్సింగ్ హెూమ్ కు తరలించారు. పరిస్థితి విషమించడంతో నర్సింగ్ హెూమ్ వైద్యులు మిండాల వెంకటేశ్వర్లు విద్యార్థులతోపాటు అదే అంబులెన్స్ లో రిషితను ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. చికిత్స అందిస్తుండగా ఆమె మృతి చెందినట్లు తెలిపారని సిఐ యు శ్రీనివాసులు తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు. మృతి కారణాలు తెలియాల్సి ఉంది. రిషిత తండ్రి వెంకటేశ్వర్లు రైల్వే ఉద్యోగిగా పనిచేసినట్లు చెబుతున్నారు. తల్లి ఆదిలక్ష్మి గృహిణి కాగా, సోదరుడు మహేష్ ఉన్నారు. రిషిత మృతి పట్ల స్పందించిన ప్రజాసంఘాలు రిషిత కుటుంబానికి రూ. 10లక్షలు ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఫిర్యాదు చేస్తే.. టీసీ ఇస్తారా..?

◆ కక్షధోరణిలో ఈపురిపాలెం బాయ్స్ హైస్కూల్ హెచ్‌ఎం ◆ హైస్కూల్ వద్ద విద్యార్థితో తల్లి నిరసన

ప్రజాశక్తి - చీరాల

బడి బాట పట్టించి నాలుగు అక్షరాలు నేర్పి విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన ఓ హెచ్‌ఎం కక్షపూరితంగా వ్యవహరిస్తూ విద్యార్థి తల్లిపై కోపంతో ఏకంగా విద్యార్థికి టీసి ఇచ్చి బయటకు పంపించింది. ఇదేంటని ఆ తల్లి హెచ్‌ఎం తీరును ప్రశ్నిస్తూ తన కొడుకుతో సహా స్కూలు వద్ద నిరసన తెలిపారు. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది. తనపై కక్ష ధోరణితోనే తన బిడ్డ చదువు మధ్యలో ఆపేసేలా టీసి ఇచ్చారని ఈపురిపాలెం బాయ్స్ హై స్కూల్ హెచ్‌ఎం రత్నావళిపై విద్యార్థి తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఈపురిపాలెం హైస్కూల్లో ఆయాగా పనిచేస్తూ దేవరపల్లి అనూషా కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, తన కొడుకును 10వ తరగతి అదే హైస్కూల్లో చదివిస్తున్నానని అన్నారు. పాఠశాల హెచ్‌ఎం రత్నావళి తనను ఆయా ఉద్యోగం నుండి అకారణంగా తొలగించారని అన్నారు. అయితే ఏ కారణంతో తొలగించారంటూ హెచ్‌ఎంను అడిగినప్పటికీ సరైన సమాధానం చెప్పకపోవడంతో తాను చేసేది ఏమీ లేక జరిగిన విషయంపై డిఇఓకు ఫిర్యాదు చేశానని అన్నారు. తనపై ఫిర్యాదు చేశాననే కక్ష్యతో 10వ తరగతి చదువుతున్న తన కుమారుడు దేవరపల్లి అశోక్ దాస్‌కు



పాఠశాల బయట ఆందోళన చేస్తున్న విద్యార్థి, తల్లి అనూష

టిసి ఇచ్చి స్కూల్ నుండి పంపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నత అధికారులెవరు తనను ఏమి చేయలేరని బెదిరింపు చర్యలకు హెచ్‌ఎం పాల్పడుతున్నట్లు ఆరోపించారు. దింతో తనకు న్యాయం చేయాలని కోరుతూ నిరసనగా స్కూల్ ఎదురుగా తల్లీ, కొడుకులు బైఠాయించారు. తల్లిపై కోపంతో విద్యార్థికి టీసీ ఇచ్చి బయటకు పంపించే పద్ధతి సరైనది కాదని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు అంటున్నారు. ఈ విషయంపై ఎంఈఓను ప్రజాశక్తి వివరణ కోరగా విద్యార్థికి టీసి ఇచ్చిన మాట వాస్తవమేనని అన్నారు. ఆ పాఠశాల డిప్యూటీ డీఈఓ పరిధిలో ఉంటుందని తెలిపారు. జరిగిన విషయం తన దృష్టికి వచ్చిందని, విచారించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి తనిఖీ పూర్తి

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక ఎఎంసి మార్కెట్ యార్డు గిడ్డంగుల్లో భద్రపరిచిన ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ పూర్తయినట్లు ఆర్డీఒ రవీందర్ తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ఎఫ్ఎల్‌సి ప్రోగ్రాం బెల్ కంపెనీ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో ఈవీఎంల తనిఖీని పూర్తి చేశామని అన్నారు. మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కష్టతరమైన ఎఫ్ఎల్‌సి, మాక్ పోల్ కార్యక్రమ ఏర్పాట్లను ఎంతో అద్భుతంగా ఏర్పాటు చేసిన ఆర్డిఓ గంధం రవీందర్, తహశీల్దారు చిన్నం సుధారాణి, డిప్యూటీ తహశీల్దారు శ్రీదేవిని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా ఆర్డీఒ రవీందర్‌ను రాజకీయ పార్టీల నాయకులు తహశీల్దారు



ఆర్‌డిఒను సన్మానిస్తున్న రాజకీయ పార్టీల ప్రతినిధులు

కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇనగలూరి మాల్యాద్రి, కెవి రామకృష్ణ, దోనేపూడి రవి, షేక్ ఫరీద్, కాగిత కోటేశ్వరరావు, నూతలపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



వెంకటేష్‌ను పరామర్శిస్తున్న రామనాథంబాబు

వెంకటేష్‌కు పరామర్శ

ప్రజాశక్తి - పర్చూరు

చీరాల వైసిపి ఇంచార్జీ కరణం వెంకటేష్‌ను డిసిఎంఎస్ చైర్మన్, పర్చూరు వైసీపీ మాజీ ఇంచార్జీ రావి రామనాథం బాబు మంగళ వారం పరామర్శించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని కరణం నివాసం వద్ద కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో జనంలోకి రావాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు యువ నాయకులు రావి లీలాకృష్ణ ఉన్నారు.

ఎస్ఐ హరిబాబు బాధ్యత స్వీకరణ

ప్రజాశక్తి - రేపల్లె



ఎస్ఐ హరిబాబు

పట్టణ ఎస్ఐగా ఎ హరిబాబు ఉద్యోగ బాధ్యతలు మంగళ వారం తీసుకున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా రేపల్లె వచ్చానని తెలిపారు. సీఐ నజీర్ బేగ్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎ హరిబాబు మీడి యాతో మాట్లాడారు. శాంతి భద్రతలు కల్పించడంలో అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుందని అన్నారు. ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి వహించి నియంత్రణకు కృషి చేస్తానని అన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో విధులు నిర్వహిస్తు లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా పరిరక్షిస్తానని అన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

నేడు జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

జగనన్నకు చేబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం స్థానిక శుభమస్తు కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం10.30 గంటలకు జరుగుతుందని ఎంపిడిఓ రాజ్యలక్ష్మి మంగళవారం తెలిపారు. ప్రత్యేక స్పందనకు కలెక్టర్ పి రంజిత్ బాషా హాజరవుతారని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ దిలీప్ రాజా

జగజ్జీవన్‌రామ్ బయోపిక్ చిత్రీకరణ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జీవిత చరిత్ర ఆధారంగా బాబూజీ అనే బయోపిక్ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు ప్రముఖ సినీ దర్శకుడు, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దోనేపూడి దిలీప్ రాజా తెలిపారు. స్థానికంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దిలీప్ రాజా మాట్లాడారు. జగజ్జీవన్ రాంగా రత్న ప్రసాద్ (మిలటరీ ప్రసాద్) నటిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు గ్రామీణ ప్రాంత నేపథ్యంలో చెరుకుపల్లి పరిసర ప్రాంతాల్లో నిర్మించేందుకు సన్నాహకాలు చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ మేరకు చెరుకుపల్లి పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. 2024 సంవత్సరం జనవరి నెలలో సినిమా నిర్మాణం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తాను గతంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బయోపిక్ నిర్మించగా దేశ వ్యాప్తంగా విశేష ఆదరణ పొందిందని తెలిపారు. సమావేశంలో జగజ్జీవన్ రాంగా నటిస్తున్న రత్నప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సు ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఇన్‌ఛార్జి నాగేశ్వరరావు

ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

బాపట్ల జిల్లా కేంద్రం నుండి వేమూరు వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిపో ట్రాఫిక్ ఇంచార్జి పి నాగేశ్వరరావు కోరారు. బాపట్ల నుండి బయలుదేరిన ఆర్టీసీ బస్సు మంగళవారం వేమూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన ప్రయాణికులకు సూచనలు చేశారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఈ బస్సు నడుస్తుందని తెలిపారు. సమయాన్ని గమనించి దానికి అనుగుణంగా ప్రయాణాలు పెట్టుకోవచ్చని తెలిపారు. వేమురు వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరిన సిపిఎం నాయకులు బి అగస్టిన్ మాట్లాడుతూ తాము ప్రతిపాదన మేరకు వేమూరు వరకు ఆర్టీసీ బస్సులు కేటాయించడం అభినందనీయమని అన్నారు. వేమూరు నుండి బాపట్లకు బస్సు సౌకర్యం వేమూరు ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. ప్రజల సౌకర్యాన్ని గమనించిన కలెక్టర్ పి రంజిత్ భాష, బాపట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.



ఎంఇఒకు బందు నోటీసు ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నేడు విద్యాసంస్థల బంద్

ప్రజాశక్తి - నిజాంపట్నం

విశాఖ ఉక్కు కార్మికుల ఆందోళనకు వెయ్యి రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా కార్మికులకు మద్దతుగా విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు ఎన్ శివశంకర్ తెలిపారు. మండలంలోని విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. మండలంలోని విద్యాసంస్థలకు మంగళవారం నోటీసులు అందజేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ సంస్థలను ప్రవేటీకరించడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. బిజెపికి రాష్ట్రంలో ఉన్న వైసిపి సహకరిస్తుందని అన్నారు.

పనులు లేక.. పూట గడవక..

- వలసబాటలో పేదలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కాలం కలిసి రాలేదు. వ్యవసాయం సాగలేదు. కరువు కాటేసింది. ఉపాధి పనులు ప్రారంభించలేదు. దీంతో నియోజకవర్గంలోని ఐదు మండలాల పేదలు ప్రతిరోజూ రెండు లారీల్లో పల్నాడు, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాలకు వలస బాట పడుతున్నారు. కొందరు పత్తి, వరి కోతలకు వెళ్తున్నారు. మరికొందరు మట్టి, బేల్దారి పనులకు వెళ్తున్నారు. కొందరు చెరుకు కోత కూలీలుగా వెళ్తున్నారు. కాలం కలిసి వస్తే జనవరి మొదటి వారంలో ఇంటి బాట పడతారు. లేకుంటే వచ్చే జూన్ వరకూ వలసల్లోనే ఉంటారు.

ముసలివాళ్లను ఇంటి వద్ద వదిలి..

ముసలివాళ్లు, చంటి పిల్లలను ఇంటి వద్ద వదిలి మిగతా వారంతా వలస వెళ్తున్నారు. వలస వెళ్లిన వారు వచ్చేంత వరకూ చంటి పిల్లల ఆలనా పాలనా ముసలివాళ్లే చూసుకోవాల్సి వస్తోంది. విద్యార్థులు గత్యంతరం లేక మధ్యలోనే చదువులు ఆపి తల్లిదండ్రులతో కలిసి వలస బాట పడుతున్నారు. బాల కార్మికులుగా మారుతున్నారు. తల్లి దండ్రులు కూడా వేరు గత్యంతరం లేక చదువులను మధ్యలోనే మానిపించి పిల్లలను తమతో తీసుకెళ్తున్నారు.

కనిపించని సీజనల్ హాస్టళ్లు..

గత ప్రభుత్వంలో ప్రతి ఏటా అక్టోబర్ రెండో వారంలోనే సీజనల్ హాస్టళ్లు ప్రారంభించేంది. వలస వెళ్లే కూలీలు తమ పిల్లలను సీజనల్ హాస్టల్లో వదిలి వెళ్లేవారు. దీంతో పిల్లల చదువులు మధ్యలో ఆగకుండా నిరాటకంగా సాగేవి. ఈ ఏడాది నవంబర్ మొదటి వారం పూరైనా ఇప్పటి వరకూ సీజనల్ హాస్టళ్ల మాటే ఎత్తలేదు. గత్యంతరం లేక తమ పిల్లలకు మధ్యలోనే చదువులు ఆపి వలస కూలీలు తమ వెంట తీసుకెళ్తున్నారు.



మల్లాపాలెం నుంచి వలస వెళ్తున్న కూలీలు

వలసలు నివారించాలంటే..

యర్రగొండపాలెం ప్రాంతంలో బొప్పాయి, బత్తాయి ఎక్కువగా పండుతుంది. ఇక్కడ జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తే కూలీలకు పని కల్పించవచ్చు. మండలంలో ముగ్గు రాళ్ల గనులు కూడా విస్తారంగా ఉన్నాయి. వాటిని వినియోగంలోకి తీసుకురావచ్చు. దళితులు ఎక్కువ మంది ఉన్నందున లెదర్ పార్కును ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపాధి కల్పించవచ్చు. యర్రగొండపాలెం నియోజకవర్గం నల్లమల అటవీ ప్రాంతానికి అంతర్భాగమైనందున విస్తారమైన వివిధ రకాల ముడి సురుకు దొరుకుతుంది. దాన్ని వినియోగంలోకి తెస్తే పేదలకు ఉపాధి దొరుకుతుంది. తద్వారా వలసలు నివారించవచ్చు.

వ్యవసాయ పనులు దొరకడం లేదు

గుంటి సుబ్బయ్య, కూలీ, యర్రగొండపాలెం



ఈ ఏడాది వ్యవసాయ పనులు దొరకడం లేదు. దీంతో వలస బాట పట్టాల్సి వస్తోంది. ప్రభుత్వం ఇక్కడే ఏదైనా పని చూపిస్తే దానిని చేసుకుంటూ జీవనం గడుపుతాం. లేదంటే వలస బాట తప్పదు.

వలస వెళ్లకపోతే పూట గడవడం కష్టమే

ముటుకూరి పాలేశ్, కూలీ, నాయుడుపాలెం



ప్రభుత్వాలు మారుతున్నాయి, నాయకులు మారు తున్నారు. అయినప్పటికీ మా బతుకుల్లో మార్పు రావడం లేదు. ప్రతియేటా వలస పోక తప్పడం లేదు. నాలుగు నెలలు పాటు వలస వెళ్లి వరి కోతలు కోస్తాం. వచ్చిన వడ్లతో ఎనిమిది నెలలు పాటు ఇంటి వద్ద ఉండి వాటిని తింటాం.

9 నుంచి 'సంక్షేమ' బోర్డుల ఆవిష్కరణ

బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజా శక్తి - బాపట్ల జిల్లా

సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డుల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 9న జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలిపారు. ప్రదర్శన బోర్డుల ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డుల ఆవిష్కరణ కార్యక్రమాలు ఈనెల తొమ్మిది నుంచి 23వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 477 గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ కార్యక్రమాలు జయప్రదంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన పదివేల పుస్తకాలు జిల్లాకు అందాయన్నారు. 25 సంక్షేమ పథకాలు, మరో నాలుగు సంక్షేమ కార్యక్రమాలపై సవివరంగా బ్రోచర్లు, బోర్డులలోను నిక్షిప్తం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమాలపై ప్రజల్లో విస్తత ప్రచారం చేపట్టాలన్నారు. సంక్షేమ పథకాలపై విస్తత ప్రచారం చేసే కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారికి బుక్లెట్ అందించి, బయోమెట్రిక్ తో ధ్రువీకరణ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈనెల 10నుంచి వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఈ కార్యక్రమాన్ని సాయంత్రం మూడు నుంచి నాలుగు గంటల వరకూ నిర్వహించాలన్నారు. ఆరోగ్య సురక్ష లాగే ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు ప్రణాళికలు రూపొందించుకుని సమర్ధ వంతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, డిఎల్‌డిఒలు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ఒంగోలులో విద్యార్థి సంఘాల ర్యాలీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, ఎఐవైఎఫ్, పివైఎల్ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిస్తున్న విద్యాసంస్థలు బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ కోరారు. విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ఎల్‌బిజి భవన్ నుంచి లాయర్ పేట సాయిబాబా గుడి వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్.వినోద్ మాట్లా డుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కార్మికులు చేపట్టిన ఉద్యమం 1.000 రోజులు పూర్తయిన సందర్భంగా ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేసి మరోసారి ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. ఈ వైఖరిని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ప్రశ్నించకపోగా సానుకూలంగా వ్యవహరించడం దారుణమైన చర్యని తెలిపారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ప్రతి ఒక్కరు నినాదించాలని కోరారు. బంద్‌లో కార్మిక, ప్రజాసంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు టి.ప్రవీణ్ కుమార్, నగర ఉపాధ్యక్షులు వీరాస్వామి, విజయ్, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

యర్రగొండపాలెం : యర్రగొండపాలెంకు చెందిన పగడాల దినేష్‌కుమార్ తల్లిదండ్రులు కడు పేదవారు. దినేష్ కుమార్‌కు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. తన కుమారుడికి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అంద జేయాలని ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్‌ను దినేష్ కుమార్ తండ్రి శివ అభ్యర్థించాడు. దీంతో ఇస్మాయిల్ ప్రత్యేక చొరవ తీసుకొని స్థానిక సాధన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొప్పోలు నాగ ప్రతాప్‌నాయుడుకు విషయం తెలియజేశారు. స్పందించిన ప్రిన్సిపల్ దినేష్ కుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.6 వేలు ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు.

22 లోపు బ్రిడ్జిని పూర్తి చేయాలి

టిడిపి డిమాండ్

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండల కేంద్రంలోని బకింగ్‌హామ్ కెనాల్ బ్రిడ్జిని రాష్ట్ర మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో ఈ వంతెనను 80క శాతం పూర్తి చేశామని, ఈ ప్రభుత్వానికి మిగిలిన 20 శాతం పనులు పూర్తి చేయటం చేతకాలేదని ఎద్దేవా చేశారు. ఒంగోలు నియోజకవర్గంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వంలో ఎలాంటి అభివద్ధి జరగలేదని అన్నారు. మండలంలో బ్రిడ్జిలు, తారు రోడ్లు వేసిన ఘనత టిడిపిదని తెలియజేశారు. ఈ నెల 22వ తేదీ లోపు బ్రిడ్జిని పూర్తి చేయాలని లేదంటే మేము చేయాల్సింది చేస్తామని తెలిపారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో పూర్తి చేయాల్సిన బ్రిడ్జిని కేవలం నిర్లక్ష్యం వల్లే చేయలేకపోయారని తెలిపారు. సొంత లాభం తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టలేదని అన్నారు. సుమారు కోటి రూపాయలతో ఈ బ్రిడ్జిని పూర్తి చేయొచ్చని, అది కూడా వెచ్చించలేని ఈ పాలకులకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం మండల అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, గేనం సుబ్బారావు, టిడిపి యువజన మండల అధ్యక్షులు పిన్ని దేవప్రసాద్, మండల నాయకులు జకరయ్య, పోలయ్య, ప్రసన్న, చీరాల సుబ్బారావు, పట్టపు అనిల్, జడ సునీల్ పాల్గొన్నారు



చిన్నారితో డాక్టర్ సునీల్ కిషోర్

చిన్నారికి ప్రత్యేక ప్లాస్టిక్ సర్జరీ

ప్రజాశక్తి-ఒంగోలు

కనిగిరికి చెందిన ఐదేళ్లపాప ప్రమాదవశాత్తు బంగారం కరిగించే ద్రావణంలో (యాసిడ్)లో పడిపోయింది. దీంతో ఆ పాపకు సుమారు 40 శాతం మేర కాలిన గాలయ్యాయి. తల్లిదండ్రులు ఒంగోలులోని ఉషా సూపర్‌స్పెష్పాలిటీ హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. డాక్టర్ ఎందేటి సునీల్ కిషోర్ ప్రత్యేకమైన శ్రద్ధ వహించి స్కిన్ గ్రాఫ్టింగ్ అనే ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషన్ చేసి పాపకు పున్ణజన్మ ప్రసాదించారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం కుదుట పడింది. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు డాక్టర్ సునీల్ కిషోర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కిషోర్ మాట్లాడుతూ తమ హాస్పిటల్‌లో కాలిన గాయాల వారికి అన్ని సదుపాయాలతో ప్రత్యేకమైన చికిత్స అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ '

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు దోర్నాల మండలంలోని కటకానిపల్లె గ్రామంలో మంగళవారం భవిష్యత్తుకు గ్యారెంటీ, ఇది బాబు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు షూరిటీ బాండ్లను పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక తమకు అందే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, కుటుంబ సాధికార సారథి పుప్పాల బాబు, నాయకులు పుప్పాల గాలెయ్య పుప్పాల చిన్న, పుప్పాల సురేష్, పుప్పాల పెద్ద గాలెయ్య, పుప్పాల నాగులు, టిడిపి నాయకలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ రాజ్యలక్ష్మి

పిహెచ్‌సి సిబ్బంది సమయపాలన పాటించాలి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది టైం ప్రకారం విధులకు హాజరుకావాలని, ప్రతిరోజూ ముఖ ఛాయా చిత్ర హాజరు వేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి ఆదేశించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో జూనియర్ సహాయకులు, సీనియర్ సహాయకులకు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అందరు టైం ప్రకారము వస్తున్నారా లేదా చూసుకోవాల్సిన బాధ్యత సీనియర్ సహాయకులు మరియు డాక్టర్‌దేనన్నారు. పరిపాలన అధికారి గీతాంజలి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో హెచ్‌డిఎస్ ఫండ్స్ ను కమిటీ వేసుకొని అవసరమైన వాటికి నిధులు ఖర్చు చేయాలన్నారు. ఆరోగ్య ఆసరా పథకం ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాల్సిన బాధ్యత జూనియర్ సహాయకులు మరియు సీనియర్ సహాయకుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ రాజేష్, సూపరిటెండెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



సమావేశంలో ఎంపిపి మోపిదేవి విజయనిర్మల, హరనాద్

సమన్వయంతో అభివృద్ధి

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల, వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ ఎన్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలను వివరించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల్లోని సమస్యలను విన్న వించుకున్నారు. తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎంపీపీ ఆదేశించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేసినప్పుడే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అందుకు కృషి చేయాలని ఎంపీపీ సూచించారు. గ్రామాల్లోని ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. సభలో ప్రస్తావించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఆదేశించారు. సమావేశంలో జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, తహశీల్దారు నెహ్రూబాబు, వైస్ ఎంపీపీలు సుబ్బారావు, ఉన్నవ వెంకటేశ్వరావు, సచివాలయ కన్వీనర్ నాజర్ ఖాన్ పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో ఎంపిడిఓ లక్ష్మినారాయణ

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలో జగనన్న కాలనీల గృహ నిర్మాణాలు వేగవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి ఎంపీడీఓ పీ లక్ష్మీనారాయణ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణంపై సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. మండలంలో బిపిఎల్ స్టేజిలో ఉన్న ఇళ్లను గ్రౌండ్ చేయాలని అన్నారు. ఫేజ్టుకు సంబంధించి మండలానికి 134 గృహాలు కేటాయించారని తెలిపారు. టార్గెట్ చేరుకోవడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాది వినీల

భ్రూణహత్యలు నివారించాలి

ప్రజాశక్తి - చీరాల

ఆడబిడ్డ పుట్టుకను గర్భంలోనే తెలుసుకుని తొలగిస్తున్నారని, ఏటా ఇలాంటి భ్రూణహత్యలు పెరిగిపోవడం నివారించాలని పలువురు న్యాయవాదులు అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శిశు సంరక్షణా దినోత్సవం సందర్భంగా పేరాల శృంగారపేట అంగన్వాడీ కేంద్రం వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు మంగళవారం నిర్వహించారు. 1994 భ్రూణహత్యల నివారణ చట్టం ప్రకారం భ్రూణ హత్యలకు పాల్పడిన, లేక ప్రోత్సహించిన చట్టరీత్యా శిక్షార్హులని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కె వాసుబాబు, టి సురేష్, బి వినీల, ఐసిడిఎస్ సూపర్ వైజర్ డి కవిత, పిఎల్‌విలు ఎస్‌డి మతీన్, సిహెచ్ షిలోహ్ ఆర్క్, మహిళా పోలీసు డి హరిత పాల్గొన్నారు.

రైతు ఉద్యమ నేత ఎన్‌జి రంగా



ఆచార్య ఎన్‌జి రంగా చరిత్ర పుస్తకావిష్కరిస్తున్న జస్టిస్ లావు

ప్రజాశక్తి - బాపట్ల

భారతదేశ వ్యవసాయ రంగంలో రైతు బాంధవునిగా ఆచార్య ఎన్‌జి రంగా ధన్యజీవిగా చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచారని సుప్రీం కోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి లావు నాగేశ్వరరావు అన్నారు. ఆచార్య ఎన్జీరంగా 123వ జయంతి సందర్భంగా రంగా ట్రస్ట్ నిర్వాహకులు రామినేని కిషోర్ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల విబి నాథ్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన రంగా జయంతి సభకు ఆయన హాజరయ్యారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆచార్య ఎన్‌జి రంగా ఆలోచనలను పరిగణలోకి తీసుకోవటం అంటే మొత్తం వ్యవసాయ రంగాన్ని గౌరవించడమే అవుతుందని అన్నారు. ఆచార్య రంగా అందించిన బలమైన నాయకత్వం వ్యవసాయ రంగాన ఆయన కీర్తిని అగ్రస్థాయిలో నిలబెట్టిందని అన్నారు. సుస్థిర వ్యవసాయానికి, అన్నదాతల అభివృద్ధికి రంగా చేసిన కృషి సాటిలేనిదని అన్నారు. సీనియర్ పార్లమెంటేరియన్‌గా దేశ చరిత్రలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి జీవిత చరిత్రను నేటితరం విద్యార్థులకు తెలియ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు హాజరై ఉంటే బాగుండేదని అన్నారు. వ్యవసాయ రంగానికి అనుబంధ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆచార్య ఎన్‌జి రంగా జీవితాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఎల్‌ఎ కోన రఘుపతి మాట్లాడుతూ వ్యవసాయంతో ఎన్‌జి రంగాకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. కళాశాలలో నిర్వహిస్తున్న రంగా జయంతి వేడుకల్లో వ్యవసాయ విద్యార్థులు హాజరు కాకపోవడాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి వారి కర్షక వేదం రంగాజీ రచనకు తెలుగు అనువాదాన్ని ఆవిష్కరించారు. సభలో మాజీ ఎంపీ ఎలమంచిలి శివాజీ, మాజీ మంత్రి వడ్డే శోభనాదీశ్వరరావు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, నేస్తం వెంకటేశ్వరరావు, శాస్త్రవేత్తలు కిషోర్, నెక్కంటి సుబ్బారావు, కామేపల్లి కృషిబాబు, కొల్లా వీరయ్య చౌదరి, పాలడుగు సత్యనారాయణ, జి ప్రసాదరావు, తుమ్మల యుగంధర్, కుర్రా పుండరీకాక్షుడు, రంగా ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్ : స్వాతంత్ర్య సమరయోధుడు, సాంప్రదాయ ఉదారవాది, పార్లమెంటేరియన్, రైతు నాయకులు ఆచార్య గోగినేని రంగా (ఎన్‌జి రంగ) జయంతి సందర్భంగా ఘన

వ్యవసాయ కళాశాలలో రంగా 123వ జయంతి వేడుకలు

నివాళి అర్పించారు. స్థానిక ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఏర్పాటు చేసిన రంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ఇన్చార్జి అసోసియేటె డీన్ డాక్టర్ సిహెచ్‌వివి సత్యనారాయణ మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా ఆచార్య రంగా కీర్తి పొందారని అన్నారు. సుదీర్ఘ కాలం పార్లమెంటేరియన్‌గా రైతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. స్వతంత్ర పార్టీ వ్యవస్థాపక అధ్యక్షునిగా రంగా తన రాజకీయ జీవితంలో మరో కోణాన్ని స్పృశించారని అన్నారు. రైతు ఉద్యమంలో ఆయన చేసిన కృషికి పద్మవిభూషణ్ అవార్డును అందుకున్నారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు, డాక్టర్ ఇ గౌతమి, కె సౌజన్య, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ వై శ్రీనివాస్, శ్రీ దశరథ రామిరెడ్డి, టీచింగ్ అసోసియేట్స్, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వై ఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.



ఆచార్య ఎన్‌జి రంగాకు నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

దీపావళి మందుల గోడౌన్లలో ఎస్‌పి తనిఖీ



దీపావళి మందుల గోడౌన్‌లో ఎస్‌పి జిందాల్ తనిఖీలు

ప్రజాశక్తి - వేటపాలెం

చట్ట విరుద్ధంగా లైసెన్స్ లేకుండా దీపావళి మందు గుండు సామాగ్రి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. మండలంలోని అక్కాయపాలెంలో ఉన్న దీపావళి మందు గుండు సామాగ్రి నిల్వచేసిన గోడౌన్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ పరిమితి, తీసుకుంటున్న భద్రతా చర్యలు, అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లాలోని సిఐలు, ఎస్సైలు దీపావళి ముందు గుండు సామాగ్రి తయారీ, అమ్మకం, నిల్వ చేసే ప్రదేశాలను తనిఖీ చేసి భద్రతాపరమైన చర్యలను పరిశీలించాలని అన్నారు. జిల్లాలో ఎవరైనా లైసెన్స్ లేకుండా చట్ట విరుద్ధంగా టపాసుల తయారీ, సరఫరా, విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత మూడు రోజులలో బాపట్ల, అద్దంకి పట్టణాలలో అక్రమంగా నిల్వచేసిన దీపావళి మందు గుండు సామాగ్రిని సీజ్ చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎవ్వరూ నిల్వ చేయవద్దని అన్నారు. దీపావళి మందులు విక్రయించదల్చిన వాళ్లు తాత్కాలిక అనుమతులు పొంది, షాపుల వద్ద నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా జనసంచార స్థలాల్లో విక్రయాలు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. మందు గుండు సామాగ్రి రహస్యంగా తయారు చేస్తున్నట్లు గమనిస్తే 100, 112కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పి ఎస్ ప్రసాదరావు, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ వి సూర్యనారాయణ, చీరాల టూ టౌన్ సిఐ కె సోమశేఖర్, ఎస్ఐ జి సురేష్ ఉన్నారు.

రేపల్లె : దీపావళి మందుగుండు సామగ్రి విక్రయాల్లో నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలని ఆర్డీఓ హేలా షారోన్ అన్నారు. స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో బాణసంచా సామగ్రి దుకాణ యజమానులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బాణసంచా తయారీకి అనుమతి లేదని, వ్యాపారులు సామగ్రిని దిగుమతి చేసుకుని విక్రయించాలని సూచించారు. స్టాక్ పాయింట్ల వద్ద ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని అన్నారు. విద్యుత్ కనెక్షన్లు, బల్బులు ఏర్పాటు చేయడం, విక్రయ ప్రాంతంలో టెస్టింగ్ వంటివి నిషిద్ధమని అన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఫైర్ ఫైటింగ్ ఎక్విప్‌మెంట్ విధిగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలను పాటించాలని, బాణసంచాలను అధిక ధరకు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు.



దీపావళి నిబంధనలపై అధికారులతో ఆర్‌డిఓ షారోన్

బాలలు స్వేచ్ఛగా జీవించాలి

బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ జె రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - చీరాల

బాలలు అందరూ తమ హక్కుల గురించి తెలుసుకొని స్వేచ్ఛగా జీవించాలని ఎపి బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ జె రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలు, కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఉపాధ్యాయులు, బాలికలతో సమావేశం ఏర్పాటు చేశారు. బాలలు స్వేచ్ఛగా జీవించాలని అన్నారు. బాలల హక్కులు భంగం వాటిల్లితే నేరుగా కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువు ద్వారా మాత్రమే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. ఈ క్రమంలో తల్లిదండ్రులకు, గురువులకు మర్యాదనిస్తూ వారి సూచనల ప్రకారం సక్రమమైన జీవితాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పట్టణంలోని అరిటాకులపేట, ప్రకాష్ నగర్ నందు ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వం ద్వారా చిన్నారులకు, గర్భవతులకు అందిస్తున్న పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ ఒడి, నాడు నేడు, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్య దీవెన, జగనన్న గోరుముద్ద, కళ్యాణమస్తు, సంపూర్ణ పోషణ అభియాన్, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ క్లాస్ వంటి సంక్షేమ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు, సుధారాణి, ఎంసీ చైర్మన్ మార్పు గ్రెగోరి, హెచ్‌ఎం కృష్ణమోహన్, అంగన్వాడీ సూపర్ వైజర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్

రెండో విడత రైతు భరోసా విడుదల

ప్రజాశక్తి. మెదరమెట్ల

వ్యవసాయ సాగు ఖర్చుల కింద పెట్టుబడి సాయంగా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.13,500చొప్పున 2019నుండి వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ పథకం కింద నేరుగా రైతుల ఖాతాలలోకి నగదు ఈరోజు జమ కావడం జరిగిందని ఎఓ పి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని 6,543 మంది రైతులకు, కౌలు రైతులకు రూ.4వేల చొప్పున మొత్తం రూ.2.61కోట్లు రైతుల ఖాతాలో జమైనట్లు తెలిపారు.

నేడు సదస్సు

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ప్రత్తిపాటి సీత రామయోగిని కళ్యాణ మండపం నందు ఈ నెల 8న బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మున్సిపాలిటీ బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు బత్తుల పద్మావతి తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, ఇతర నష్టాలను గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతోపాటు అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

ఇంటింటికీ టిడిపిలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని నూజిల్లపల్లిలో బాబు షఉరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలు మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికీ నీరు, పూర్ టు రిచ్, బీసీ రక్షణ చట్టం గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు మహానాడు వేదికగా ఇటీవల ప్రకటించిన పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని సూచించారు. చంద్రబాబు ప్రకటించిన హామీలు ఎలా సాధ్యంమని వైసిపి నేతలు వక్రభాష్యం చెబుతున్నారని అన్నారు. జగన్‌రెడ్డి లాగా అప్పులతో కాకుండా పరిశ్రమలు స్థాపించి, సంక్షేమం, అభివృద్ధి రెండు ముందుకు తీసుకు వెళ్తారని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ రంగ సమస్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని అన్నారు. వైసిపి పాలనలో 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై మోయలేని భారం వేసిన జగన్‌రెడ్డికి పాలించే అర్హత లేదని అన్నారు. టిడిపి


కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని చెప్పారు. దళితుల సంక్షేమాన్ని జగన్ గాలికి వదిలేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో నూజిలపల్లి మాజీ సర్పంచ్ గొట్టిపాటి వెంకటరత్నకుమారి, టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్, మాజీ జెడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, గొట్టిపాటి ఖాజా స్వామి, పెంట్యాల రామలింగస్వామి, బెల్లంకొండ దశరథ పాల్గొన్నారు.

అక్రమ ఓట్లపై నమోదుపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

నియోజకవర్గ ఓటర్ల జాబితా సవరణపై అవక తవకలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆర్డిఓ జి రవీందర్‌కు మంగళవారం పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ జీరో డోర్ నెంబర్‌పై వున్న ఓట్లను పరిశీలించాలని కోరారు. అక్రమ ఓట్ల నమోదుకు బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, షేక్ ఫరీద్ మస్తాన్, కొల్లూరి వెంకటరావు పాల్గొన్నారు.


ఆర్‌డిఒకు పిర్యాదు చేస్తున్న నరేంధ్రవర్మ

వర్షంలోనూ ఏలూరి పాదయాత్ర

ప్రజాశక్తి - ఇంకొల్లు

చిన్నగంజాం మండలంలోని గొనసపూడి నుంచి ఇంకొల్లు మండలం పావులూరు పొలిమేర ఆంజనేయస్వామి ఆలయం వరకు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు తల పెట్టిన మహా పాదయాత్ర నిర్వహించారు. గొనసపూడి, ఇంకొల్లులో సాయంత్రం వర్షం పడుతున్నా కూడా పాదయాత్ర సాగించారు. సందర్భంగా ఏలూరు సాంబశివరావు మాట్లాడుతూ చంద్రబాబు పాలన రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఎంతో అవసరమని అన్నారు. 150సీట్లు సాధించిన సిఎం జగన్ పాలన చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు అనేక విధాల వేధిస్తున్నారని అన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి వేధించటమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. రైతులు వర్షాభావంతో పంటలు ఎండిపోతూ అల్లాడుతున్నప్పటికీ తాను మాత్రం పట్టిసీమతో కొమ్మూరు కాల్వ ద్వారా నీరు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ నేటి వరకు నీరు ఇవ్వకుండా పంటలను


పాదయాత్రలో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

ఎండగట్టాలని ఆరోపించారు. ప్రజలలో తిరుగుబాటు గమనించి ప్రస్తుతం నీరు వదిలే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇంకొల్లులో ఎన్టీఆర్ బొమ్మ నిర్మాణానికి విక్రం నారాయణరావు పూర్తి సహాయ సహకారాలు అందించారని అన్నారు. పార్టీలకతీతంగా గొనసుపూడి గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ముందున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఫారం7 ద్వారా అక్రమంగా ఓట్లు తొలగించే ప్రక్రియకు తెరతీశారని అన్నారు. అక్రమ తొలగింపులపై కోర్టును ఆశ్రయించడంతో అక్రమాలకు పాల్పడిన అధికారులు కొందరు సస్పెండ్ అయ్యారని అన్నారు. అక్రమంగా ఓట్ల తొలగింపుకు పాల్పడిన ఎవరిని వదిలే ప్రసక్తి లేదని అన్నారు. తొలుత గొనసపూడి నుంచి ప్రారంభమైన యాత్ర అక్కడ ఆలయాలలో పూజ చేసి బయలుదేరారు. కడవకుదురు రోడ్డు మీద భీమవరం నాగేంద్ర స్వామి పుట్ట వద్దకు చేరకుని అక్కడి నుంచి ఇంకొల్లు బయలుదేరారు. ఇంకొల్లులో అంబేద్కర్, జగజీవన్‌రాం విగ్రహాలకు నివాళు లర్పించారు. అక్కడి నుండి పొలిమేర ఆంజనేయ స్వామి వద్దకు చేరి యాత్రను ముగించారు. దాదాపు 17 కిలోమీటర్ల యాత్ర కొనసాగింది. యాత్రలో ఆయన వెంట ఇంకొల్లు, చినగంజాం, కారంచేడు మండలాల టిడిపి అధ్యక్షులు పొద వీరయ్యచౌదరి, హనుమంతరావు, తిరుమలశెట్టి శ్రీహరి, వాణిజ్య విభాగం పార్లమెంటు అధ్యక్షులు కొండ్రగుంట శ్రీహరిబాబు, యువ పారిశ్రామికవేత్త విక్రం నారాయణరావు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

మూడు నెలలుగా జీతాలు చెల్లించ లేదంటూ తమకు న్యాయం చేయాలని కోరుతూ పంచాయతి కార్మికులు మంగళ వారం నుండి సమ్మెకు దిగారు. వీధుల్లోని చెత్త అంతా ఎక్కడిది అక్కడే ఉంది. వెంటనే జీతాలు చెల్లించి తమ కుటుంబాలను ఆదు కోవాలని పంచాయతి కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. పంచాయతి కార్మికులు చేస్తున్న సమ్మె, దీక్షా శిబిరాన్ని పర్చూరు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు పరామర్శించి వారి తో కూర్చొని సమస్యలు అడిగి తెలుసు కున్నారు. బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరగనుంది. జిల్లా కలెక్టర్ ఇంకొల్లుకు రానున్నారు. పంచాయతీ కార్మికులు వీధుల్లో చెత్త ఎక్కడికక్కడే ఉండటంతో అధికారుల్లో ఆందోళన నెలకొంది.


పంచాయితీ కార్మికులతో ఏలూరి

బస్సు ప్రమాదంలో మరణించిన బాలుడికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - పంగులూరు

విజయవాడ బస్టాండులో సోమవారం జరిగిన బస్ ప్రమాదంలో మరణించిన బాలుడికి మంగళవారం సాయంత్రం పంగు లూరులో అంత్యక్రియలు జరిగాయి. విజయ వాడ బస్టాండులోకి బస్ఉ దూసుకొచ్చి ముగ్గురు వ్యక్తులు మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ప్రమాదంలో చీరాల విజిలీపేట కు చెందిన మోటాని కుమారి, ఆరు నెలల వయస్సు గల కుమారి మనవడుతో పాటు గుంటూరు జిల్లాకు చెందిన మరో వ్యక్తి మరణించారు. ఆరు నెలల వయస్సు గల కుమారి మనవడి తండ్రి స్వగ్రామం పంగులూరు. దళిత కాలనీకి చెందిన కాటి యలమంద చీరాల విజిలేపేటకు చెందిన మోటాని రాజు, కుమారిల కుమార్తె ఝాన్సినీ


బస్సు ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి

వివాహం చేసుకున్నాడు. వీరికి నాలుగు సంవత్సరాల కుమారుడు ఆయన్స్‌తో పాటు, ఆరు నెలల వయస్సు గల కుమారుడు కూడా ఉన్నాడు. యలమంద విజయవాడలో కాపురం ఉంటూ, కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆరునెలల మనుమడిని చీరాల తీసుకొచ్చి, పేరు పెట్టాలని అమ్మమ్మ కుమారి విజయవాడలోని కుమార్తె ఇంటికి వెళ్ళింది. అల్లుడు యలమంద తిరుపతికి కారు బాడుగకు వెళ్ళటంతో అల్లుడిని తరువాత రమ్మని కుమారి ఇద్దరు మనవల్లు, కుమార్తెను తీసుకొని సోమవారం చీరాల బయలు దేరారు. మొదట రైల్వే స్టేషన్‌కు వెళ్ళగా రైలు వెళ్లిందని చెప్పటంతో తరువాత బస్టాండుకు వచ్చారు. బస్టాండులో కూర్చున్న వారిపైకి బస్సు దూసుకు రావడంతో కుమారి, మనవడు చనిపోయారు. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం మంగళవారం బంధువులకు అప్పగించటంతో బాలుడి మృతదేహంను పంగులూరు తీసుకొచ్చారు. వాటర్ బాటిల్ కొనటానికి తనతోపాటు నిన్ను, అమ్మమ్మను తీసుకెళ్లినట్లయితే ఇంత ఘోరం జరిగేది కాదయ్యా అని బాలుడిని పట్టుకొని తల్లి ఝాన్సి బోరున ఏడవటం పలువురికి కన్నీళ్లు తెప్పించింది. బంధువులు, కుటుంబ సభ్యుల రోదనల మధ్య మంగళవారం మధ్యాహ్నం బాలుడి అంత్యక్రియలు నిర్వహించారు. బాలుడి మృతదేహాన్ని వైసిపి నాయకులు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకట సుబ్బారావు, గుడిపూడి రామారావు, షేక్ సుభాన్ సాహెబ్ పరామర్శించి నివాళులర్పించారు.


సమావేశంలో ఆర్డీఒ హేలా షారోన్

రాజకీయ పార్టీల సమావేశం

ప్రజాశక్తి - రేపల్లె

ఎపి ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 2024 స్పెషల్ సమ్మరీ రివిజన్‌కు సంబంధించి ప్రతి వారం రాజకీయ ప్రతినిధులతో నిర్వహించే సమావేశంను స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్డీఓ హేలా షారోన్ మంగళవారం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలను విడుదల చేసిందని అన్నారు. అన్ని పార్టీల నాయకులు ఆ ఓటర్ లిస్టులను పరిశీలించుకోవాలని కోరారు. ఓట్ల తొలగింపులు ఉంటే సంబంధిత బిఎల్‌ఎలకు తెలపాలని అన్నారు. ఓటు పొందుటకు, ఓటును తొలగించుటకు, ప్రస్తుతం వున్న ఎన్నికల నిబంధనలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి విజయసారథి, తాసిల్దారు మల్లికార్జునరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, టిడిపి నుండి ధర్మ తేజ పాల్గొన్నారు.ద

సొంత నిధులతో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని నాయుడువారిపాలెం ప్రధాన రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లడానికి సరైన రోడ్డు లేకపోవడంతో సర్పంచి గుమ్మడి సీతా మహాలక్ష్మి, రామ్మోహనరావు తన సొంతనిధులు రు.1.20లక్షలతో రోడ్డు నిర్మాణం చేయించారు. పాత మద్రాసు రోడ్డు నుండి గ్రామంలోకి వెళ్లడానికి గతంలో ఆర్అండ్‌బి అధికారులు నిర్మించిన రోడ్డు సరిగ్గా లేక 100మీటర్ల మేర గుంతలు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఆ రహదారి మొత్తం గుంటలు పడ్డాయి. వర్షం పడినప్పుడు వాటిలో నీరు చేరి దాని పక్కన వున్న చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం మారింది. సమస్య ను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు. దీంతో సర్పంచ్ సీతామహాలక్ష్మి స్పందించి తన సొంత నిధులు వెచ్చించి రహదారిలో ఉన్న గుంటలు పూడ్చి చదును చేయించారు. ఈమె గతంలో కూడా తన స్వంత నిధులతో గ్రామంలో స్మశానానికి వెళ్ళు రహదారిని కూడా బాగు చేయించి గ్రామస్తుల ఇబ్బందులు తొలగించారు.


సర్పంచి నిధులతో రోడ్డు


సమావేశంలో మాట్లాడుతున్న హనుమంతరావు

కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు

ప్రజాశక్తి - కర్లపాలెం


రైతుల పరికరాల కొనుగోలు, ఇతర ఖర్చుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు అందిస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎం హనుమంతరావు తెలిపారు. స్థానిక వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కర్లపాలెం యూనియన్ బ్యాంక్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 40మంది పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణాలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకృష్ణ, పశువైద్యులు డాక్టర్ ఎం రేచల్ దివ్య, డాక్టర్ ఎం మహేష్, యూనియన్ బాంక్ మేనేజర్ శైలేష్, అసిస్టెంట్ మేనేజర్ మనోజ్, బాపట్ల ఏరియా వైద్యశాల ఎడి డాక్టర్ టి శంకరరావు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు

బాపట్ల కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. వైఎస్ఆర్ రైతు భరోసా ఐదో ఏడాది రెండో విడత, పిఎం కిసాన్ నగదు పంపిణీని స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం ప్రారంభించారు. శ్రీసత్యసాయి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించిన కార్యక్రమాన్ని జిల్లా రైతులు వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. అనంతరం చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ చేతుల మీదుగా రైతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తున్నట్లు తెలిపారు. రైతుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 1,91,843 మంది రైతులకు రూ. 79.87 కోట్ల నిధులు విడుదలైనట్లు తెలిపారు. ఎమ్మెల్సీ పోతుల సునీత రాష్ట్రంలో రైతు సంక్షేమ పాలన సాగుతుందన్నారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదు కుంటుందన్నారు.



చెక్కులు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ సునీత

పంటల కోత సమయంలో రైతులను ఆదుకోవడానికి నగదు పంపిణీ చేయడం శుభపరిణామన్నారు. ఈ క్రాప్ నమోదు నుంచి సున్నా వడ్డీతో పంటల బీమా వర్తింప చేస్తూ రైతులకు వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివద్ధి చెందాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మంతెన దశరథ మహారాజు మాట్లాడుతూ పంటల కోత సమయంలో రైతులను ఆదుకోవడం శుభ పరిణా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, ఉద్యాన శాఖ ఏడీ జె.జెనెమ్మ, మార్కెటింగ్ శాఖ ఏడీ రమేష్ బాబు, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ హను మంతరావు, ఎఎంసి చైర్మన్ పి.ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ఆదుకునేందుకు కృషి

- ఫసల్ బీమాలో పొగాకు పంట చేర్చేందుకు చర్యలు
- బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పొగాకు రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తున్నట్లు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో 142 మిలియన్ కిలోల పొగాకు పండించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. రైతు సంఘాల నేతలతో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రైతు సంఘాల నేతలు బోర్డు చైర్మన్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది పొగాకు రైతులకు అధిక లాభాలు వచ్చినట్లు తెలిపారు. లోయర్ గ్రేడ్ పొగాకుకు సైతం మంచి ధరలు పలికాయన్నారు. రానున్న రెండేళ్ల పొగాకు దిగుబడి ఆశాజనకంగా ఉంటుందన్నారు. కరోనా నేపథ్యంలో ఇతర దేశాలలో పొగాకు సాగు తగ్గటంతో ఎగుమతులు పెరిగాయన్నారు. గత ఏడాది రూ.950 కోట్ల విదేశీమారక ద్రవ్యం బోర్డుకు సమకూరిందన్నారు. ఈ ఏడాది 1200 - 1400 కోట్లు విదేశీ మారక ద్రవ్యం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. పొగాకు రైతులను ఆదుకోవటానికి బోర్డు ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. పొగాకు వేలంలో ప్రముఖ కంపెనీలు పాల్గొనేలా చర్యలు తీసు కుంటామన్నారు. రైతులు పండించిన పొగాకుకు మంచి ధరలు వచ్చేలా కృషి చేస్తామన్నారు. హయ్యర్ గ్రేడ్‌తో పాటు లోయర్ గ్రేడ్ పొగాకు కూడా సరైన ధరలు లభించేలా చూస్తామన్నారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో రైతులు పండించే పొగాకుకు మార్కెటింగ్‌లో ఎదురయ్యే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పరిమితికి మించి పండించిన పంటకు పొగాకుకు అపరాధ రుసుం విధించే విషయాన్ని ఆలోచిస్తామన్నారు. పొగాకు పండించే రైతులకు సాంకేతిక పరమైన సలహాలు, సూచనలు అందించేందుకు సిబ్బంది కొరత ఉందన్నారు. సిబ్బంది భర్తీ విషయమై బోర్డులో చర్చిస్తామన్నారు. ఔట్‌సోర్సింగ్ ద్వారా ఖాళీగా పోస్టులను భర్తీ చేసే విషయాన్ని ఆలోచిస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా కొన్ని పంటలకు పరిహారం ఇస్తున్నారని తెలిపారు. అందులో పొగాకు పంటను చేర్చే విషయమై కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. వాతావరణ ఆధారిత బీమా పొగాకు పంటకు వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న కాలంలో పొగాకు రైతుల సంక్షేమం కోసం బోర్డు పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పొగాకు బోర్డు సభ్యులు మారెడ్డి సుబ్బారెడ్డి, బోడపాటి బ్రహ్మయ్య, పి. ప్రసాద్, పమ్మి భద్రిరెడ్డి, కలిగిరి శ్రీకాంత్, భాస్కర్, కె.వెంకటేశ్వర్లు, వడ్డెళ్ళ ప్రసాద్, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్

అసమానతలు లేని సమాజమే లక్ష్యం

- రాష్ట్రంలో మహిళలకు రక్షణేదీ?
- మోడీ ఎన్ని ఉద్యోగాలిచ్చారో చెప్పాలి..
- ప్రజారక్షణ భేరి బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి డిమాండ్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మహిళలను లక్షాధికారులను చేస్తామన్న సిఎం జగన్ వారిని బిచ్చగాళ్లను చేయకుంటే ఎంతో మంచిదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి ఎద్దేవా చేశారు. అసమానతలు లేని సమాజం కోసం సిపిఎం చేపట్టిన పోరాటాన్ని అందరూ బలపర్చాలన్నారు. ప్రజారక్షణ భేరి బస్సుయాత్రలో భాగంగా సంతనూతలపాడులో నిర్వహించిన బహిరంగసభలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు వస్తాయని చెప్పిన మోడీ ఇప్పుడు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో చెప్పాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రికి గానీ, మంత్రులకు గానీ కనిపించడం లేదని విమర్శించారు.


సంతనూతలపాడులో కళాకారుల ప్రదర్శన

రాష్ట్రంలో 300 మండలాల్లో కరువు ఉంటే కేవలం 103 మండలాలనే కరువు కింద ప్రకటిం చారన్నారు. ఈ మండలాల్లోనూ ఎలాంటి సహాయక చర్యలూ లేవన్నారు. కేంద్రం రాష్ట్రానికి అన్ని రకాలుగా అన్యాయం చేసినా వైసిపి, టిడిడి, జనసేన పార్టీలు ఏమాత్రం ప్రశ్నించకపోగా ఆయనకే భజన చేసే పరిస్థితి వచ్చిందన్నారు. సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఎస్‌కె.మాబు అధ్యక్షత వహించారు. సభకు స్థానిక పార్టీ నేత బంకాసుబ్బారావు స్వాగతం పలకగా నెరుసుల వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.


కొండపిలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు దయా రమాదేవి


మేదరమెట్లలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్

రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు

కొండపి: రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడితే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని సిపిఎం రాష్ట్ర నాయకులు దయా రమాదేవి తెలిపారు. ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర మంగళవారం కొండపికి వచ్చింది. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు. తొలుత స్థానిక పెరిదేపి సిపిఎం నాయకులతో పాటు మండలంలోని సిపిఎం నాయకులు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ స్థానిక గాందీబొమ్మ సెంటర్ మీదుగా జెండా చెట్టు, ఎన్‌టిఆర్ కూడలి సాగింది. ఎన్‌టిఆర్ కూడలిలో ప్రజానాట్య మండలి కళాకారులు ఆలపించిన గీతాలు ప్రజల్ని ఆకట్టుకున్నాయి. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రమాదేవి మాట్లాడుతూ మతోన్మాద బిజెపిని తరిమికొట్టి అసమానతలు లేని అభివృద్ధిని సాధిద్దామని పిలుపునిచ్చారు. సభకు సిపిఎం నాయకులు కెజి.మస్తాన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసులు,వి.బాలకోటయ్య, బి.రఘురాం, టంగుటూరు మండల కార్యదర్శి వి.మోజస్, శింగరాయకొండ నాయకుడు టి.రాము, కొండపి మండల నాయకులు మల్లెల కొండయ్య, అంగలకుర్తి బ్రహ్మయ్య, ఎం.పెద్ద పేతురు, ముప్పరాజు బ్రహ్మయ్య పాల్గొన్నారు.



సంతనూతలపాడులో మాట్లాడుతున్న ఉమా మహేశ్వరరావు

వ్యవసాయాన్ని నాశనం చేస్తున్న బిజెపి

శింగరాయకొండ: దేశంలో వ్యవసాయ రంగాన్ని బిజెపి నాశనం చేస్తూ పోతుంటే రాష్ట్రంలో అధికార వైసిపి ప్రతిపక్ష టీడీపీలు నోరు మెదపకుండా ఉంటున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర జరుగుమల్లి మండలం, చిరుకూరపాడుకు చేరుకుంది. యాత్రకు సిపిఎం రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య, కె.ఉమామహేశ్వరరావు, ఎం.భాస్కరయ్య, డి.రమాదేవి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, జి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరుగుమల్లి మండలం చిరుకూరపాడు సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో వి.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో వర్షపు నీటితోనే వ్యవసాయం చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సాగునీరు లేక కరువుతో అల్లాడిపోతుంటే అధికార వైసీపీకి పట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వేశపోగు మోజెస్, కెజి.మస్తాన్, టంగుటూరు రాము, ఎం. రమేష్, రఘురాం, బాలకోటయ్య, సిహెచ్.వినోద్,శివయ్య, సుబ్బారావు, మీరాసా, కొండబత్తిన శీను, జి.అంకయ్య, పడిదపు రవికుమార్, బాబూరావు, రవి పాల్గొన్నారు.

అసమానతలు లేని అభివృద్ధే ధ్యేయం

మేదరమెట్ల: అసమానతలు లేని అభివద్ధే ధ్యేయంగా ముందుకు నడవాలని మాజీ శాసనసభ్యులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ అన్నారు. ప్రజారక్షణ భేరి బస్సుయాత్ర మంగళవారం బాపట్ల జిల్లా, కోరిశపాడు మండలంలోకి వచ్చింది. స్థానిక పార్టీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేదరమెట్ల సెంటర్‌లో గఫూర్ మాట్లాడుతూ ఈ నెల 15న విజయవాడలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ప్రజలు అధికసంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, ప్రభాకర్‌రెడ్డి, బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, ఉమామహేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.ఆంజనేయులు, ఎం.పెద్దసుబ్బారావు, వై.రవీంద్ర, బొంత దశరథ, కంచర్ల సురేష్ పాల్గొన్నారు.